# కప్పగంతుల మల్లికార్జునరావు



# కోతి

తోషి బజానా...తోషీ బజానా... మియా తోషీ బజానా...

బాజా బజానా...బాజా బజానా...మియా
బాజా బజానా...

యాదయ్య పాడిన పల్లవినే తిప్పి తిప్పి పాడుతున్నాడు. డోలక్ వాయిస్తున్నాడు 'భాష'ని 'తోషీ'గ చేసి పాడటం అతని కలవాటు

జనానికి ఆ పదాల అర్థం పట్టలేదు. పాటే పట్టలేదు

అందరి చూపులూ కోతుల మీదే వున్నాయి

మూడు కోతులు దిమ్మలమీద కూర్చొని పాటకు అనుకూలంగా తలలూపుతూ భజన చేస్తున్నాయి. శివప్ప చిన్న తప్పెట వాయిస్తూ అభినయిస్తూంటే జనానికి చూడముచ్చటగా వుంది

ఎన్ని అభినయాలు చేస్తున్నా శివప్ప చూపులన్నీ నేలమీదనే వున్నాయి అప్పుడప్పుడూ కంటికేదో కన్పిస్తే చటుక్కున వెళ్ళి ఆ పదార్థాన్ని ముందు కాలితో తీసుకుని నోట్లో పెట్టుకుని వస్తున్నాడు అది కనిపెట్టి కొందరు పిల్లలు తినే పదార్థాలు చేతిలో పెట్టుకుని శివప్పను వూరిస్తున్నారు. మరికొందరు అతని ముందుకు విసిరేస్తున్నారు

శివప్ప మగకోతి యాదయ్య మూడు ఆడకోతుల్లో ముఖ్యమైనది ఆ కోతి యాదయ్య జీవనోపాధి జనానికి స్టార్ ఎట్రాక్షన్!

మూడు కోతుల మెళ్ళో తాళ్ళున్నాయి. ఆ తాళ్ళ అతివలి కొనలు యాదయ్య చేతిలో వున్నాయి ఆ తాళ్ళను వదిలితే కోతులు వెళ్ళగలిగినంత మేరకు జనం గుండ్రంగా మూగివున్నారు మధ్య మధ్య జనం వుత్సాహం పట్టలేక ముందుకు తోసుకువస్తున్నారు. అప్పుడు యాదయ్య కోతుల తాళ్ళను చివరిదాకా వదిలేస్తున్నాడు. కోతులు దగ్గరికి రాగానే జనం కేరింతలు కొడ్తూ వెనక్కి జరుగుతున్నారు

యాదయ్యకు నోటు హక్కుంది. కానీ ఆ నోటు మొహం చూచి ఎరగడతను ఎందుకంటే వోట్ల పండుగ ఎప్పుడొస్తుందో ఎప్పుడు పోతుందో అతనికి తెలియదు ఆ సమయంలో అతనెక్కడుంటాడో అతనికేం తెలియదు కోతి ఆటకు ఎక్కడ గిరాకీ వుంటే అక్కడ తిరుగుతుంటాడు కులాలు మతాలు ఎప్పుడో కాని గుర్తుకు రావు అతనికి ఆకలి ముందు అవి అల్ప విషయాలుగా కన్పిస్తాయతనికి

అతని ప్రదర్శనకు జనానికేం లోటుండదు ఎందుచేతనంటే ప్రదర్శనకు ప్రవేశానికి వీధిమారుస్తాడు. సెంటర్లు మారుస్తాడు. ఐతేమ్పమ్మారింమారవు ప్రేక్షకులు ఆటచూచి ఆనందిస్తారే కాని డబ్బులనే సరికి గుట్టుగా తోక ముడుస్తారు. ఎక్కువ డబ్బులు దొరికిన్నాడు పండుగ దొరికిన్నాడు పస్తు అది యాదయ్యకు మామూలే వో సీసాకల్లో సారాయో తాగి కడుపునిండా తిని పస్తు కొన్న రోజులన్ని యాదయ్యకు పండుగలే కాని అలాంటి రోజుల్ని వేళ్ళమీద లెక్కించవచ్చు

యాదయ్య పాట ఆగింది. డోలక్ శబ్దం కూడా ఆగింది.

"శివప్పా ఇట్టా రారా" యాదయ్య పిల్చేడు

రానన్నట్టు తలూపేడు శివప్ప యాదయ్య బెదిరిస్తే తనూ బెదిరించాడు చివరికి దగ్గరికి కొచ్చాడు

"శివప్పా నువ్వు సిన్మాలు సూత్తావా?"

చూస్తానన్నట్టు తలూపేడు శివప్ప

"యీ రోజుల్లో నీ కెవరంటే ఇష్టం కిట్టు, సోబన్‌బాబు నాగేశ్వరరావు ఎన్టీ రామారావు"

మొదటి ముగ్గుర్నీ కాదని తలూపిన శివప్ప ఎన్టీ అనగానే ఇష్టం అన్నట్టు అభినయించాడు

"అయ్యా! యీడికి యన్టీ రామారావు అంటే యిట్టముండీ. ఎందుకురా అంటిట్టం?"

శివప్ప రామారావులా డాన్సు చేశాడు ఇంకో కోతిని డేన్సు చెయ్యమన్నట్టు లాగేడు

"జగమాలా నీ అదురుట్టం పండిందే యీరో రామారావుగోరు నీతో డేన్స్ సేతాడంట. నువ్వేవరివి? జయమాలినివా? సిలుకుసిమితవా"

జయమాల ఆడకోతి పేరు జయమాలిలా వూగనారంభించింది

"ఎన్టీ రామారావు జయమాలిని డేన్సు సేత్తున్నారు బాబులూ సూడండి"

అంతా చూచి ఆనందంగా చప్పట్లు కొట్టేరు

"యిప్పుడు ఎన్టీవోరు అమ్‌జాద్‌ఖానతో పైటింగ్ సేత్తారు"

మూడో కోతికి వో కర్ర. శివప్పకు వో కర్ర యిచ్చాడు యాదయ్య వాటితో కర్ర యుద్ధం కాసేపు. కర్రలను తుపాకిలనుకొని యుద్ధం కాస్సేపు చేసేరిద్దరూ.

"తోషీ బజానా...తోషీ బజానా...మియా తోషీ బజానా"

ప్రదర్శనలో ఆఖరి ఘట్టం జయమాల పెళ్ళి.

పెద్ద రాజకుమారుడిలా పోజుపెట్టి దిమ్మమీద కూర్చున్నాడు శివప్ప పెళ్ళికూతురులా సిగ్గుపడుతూ వచ్చింది జయమాల.

"ఒరేయ్ శివప్పా. నీ పెళ్ళాం వచ్చిందిరా సిగ్గు పడ్తోంది కాస్త దాని వైపు సూసి పలకరించరా"

శివప్ప భార్యవైపు చూడకపోగా జయమాల వైపు తిరిగి ఏమేమో అభినయాలు చేసేడు. 'ఛీ' అని ఉమ్మేసేడు. జయమాల కళ్ళు తుడుచుకొంది.

"ఒరేయ్ శివప్పా ఆడకూతుర్ని అట్లా ఏడిపిత్తావ్ నీకేం రోగం వచ్చిందిరా? మామగారివి పిలవమన్నావేందిరా?"

మూడో కోతి మామగారి వేషం కట్టింది. అల్లుడిని బతిమలాడింది కూతుర్ని ఏలుకోమని శివప్ప అలిగేడు హటం చేసేడు. అంతటితో పూరుకోక హఠాత్తుగా లేచి జయమాలను పట్టుకొని ధమా ధమా అని దావ చితకబాదేడు

సూసేరా బాబూ-ఆడి అన్యాయం? జయమాలను పెళ్ళిగాకముందు ఎవుడో రగుడి ఎదవ పేమించాడంట! ఆడిదగ్గరికి పొమ్మంటున్నాడు దాన్ని. మీరన్నా న్యాయం సెప్పండిబాబూ..."

"ఆడెవుడో పెళ్ళికిముందు వొట్టినే పేమించాడా? లేక జయమాలను సెరిచాడా? జయమాల మంచిదయితే ఆడెందుకు ఎల్లగొడ్తాడు?" ఎవరో ప్రేక్షకుడు శివప్పను సపోర్ట్ చేస్తూ అన్నాడు

**లెక్క పూర్తయింది. నాలుగురోజులు కాదు, నాలుగు నెలలైనా రాముడికివ్వాల్సినంత డబ్బు పోగుకాదు. అప్పటికే తను మాడుతున్నాడు. కూతుర్ని మాడుస్తున్నాడు. కానీ ఆదాయం పెరగందే? పైసా....పైసా....**

"సెడిందనే అనుకోంతాం ఆ యిసయం పెళ్ళికిముందు శివప్పకు తెలియదా?" మరెవరో అడిగాడు

"ఏరా శివప్పా! పెళ్ళికిముందు నీ పెళ్ళాం సెడిపోయిందని నీకు తెల్వా?"

తెల్సునన్నట్లు తలూపేడు శివప్ప.

"అయితే ఎందుకు చేసుకొన్నావ్? పెద్ద పుగాడివయినట్లు పోజులేస్తున్నావ్? చెడిందాన్ని చేసుకొన్నావ్ యిప్పుడు ఎలకొనంటావ్?"

ఉన్నట్లుండి శివప్ప లేవాడు. ఏంచేస్తాడో? ఉత్కంఠ.

యాదయ్య పక్కనున్న కర్ర తీసుకొన్నాడు శివప్ప దాంతో బదబదా బాదసాగేడు-జయమాలను కాదు మామగారిని.

"ఒలోరి...ని బండ బడ అత్తమీద కోపం దుత్తమీద సూపిత్తన్నావేందిరా? నీ పెళ్ళాం సెడ్తే-ఎద్దెన మామగాడేం సేసేడు?"

శివప్ప ఏదో చెప్పి మళ్ళీ మామగారిని బదబదా బాదసాగేడు.

"మామగారు కట్టం యిత్తాననేసరికి ఆసెపడి సెడిందని తెల్సినా దాన్ని కట్టుకొన్నాట్ట! ఇప్పుడు మామగాడు కట్నం యియ్యలేదంట! పెళ్ళాం సెడిందని కాదు అడి కోపం, కట్నం డబ్బులియ్యలేదని. సాల్లేరా, ముసిలాడిని సంపకు" శివప్ప చేతిలో కర్ర లాక్కొన్నాడు యాదయ్య.

ఈలోగా జయమాల పౌరుషంగా తలెత్తి ఏదో అంది.

"ఒరేయ్ శివప్పా! నీ కొంప కూలిందిరోయ్. నీ పెళ్ళాం ఆ రౌడివోడి దగ్గరికే ఎల్తుందట! నీకన్నా వాడే నయమంట!"

అలా అంటుండగానే శివప్ప డ్యుయల్ రోల్‌లో వచ్చాడు-మీసాలు మెలేస్తూ. పెద్దగా రౌడీలాగా నవ్వుతూ జయమాలను అమాంతం ఎత్తుకొని వెళ్ళిపోయాడు

"శివప్పా...శివప్పా!" యాదయ్య శివప్పను పిల్చేడు

"ఇంకెక్కడి శివప్పండీ! ఈపాటికి అతను ఆత్తె సేసుకుని..."

"లేదులేదు" అన్నట్లు శివప్ప ప్రత్యక్ష మయ్యాడు అతడి చేతిలో సీసా వుంది. సీసా పైకెత్తి పట్టుకొని తాగసాగేడు.

డోలక్ గట్టిగా మోగింది

"బాబులూ! ఇప్పుడు సూసిన కతకు పేరేం దు పెత్తారు?"





"జయమాల లేసిపోయింది"

ప్రేక్షకుల్లో ఎవరో అన్న మాటకు జనమంతా చప్పట్లు కొట్టేరు చప్పట్లుకొడ్తూనే శివప్ప చేతులు చాచి జనంమధ్యా తిరగసాగేరు జనం ఎవరిదోవన వాళ్ళు వెళ్ళిపోసాగేరు

* * *

ఆ రోజు సంపాదనగా వచ్చిన చిల్లరినంతా లెక్కపెడ్తున్నాడు యాదయ్య

"అయ్యో! రాముడు గోతు నాలుగురోజులు గడువిచ్చిండు అప్పైన ఒక్క నాకోసం ఆగడంట!" కళ్ళల్లో నీళ్ళు నింపుకొని అంది కోటేశ్వరి

కోటేశ్వరి యాదయ్య కూతురు ఎప్పటినుంచో రాముడిమీద మోజుపడింది. మనసిచ్చింది మొగుడనుకుంది.

రాముడు మంచివాడు కష్టించి పనిచేసే శక్తి వున్నవాడు అల్లరిచిల్లర తిరుగుళ్ళు లేనివాడు కుటుంబ బాధ్యతలు తెల్సినవాడు

"కోటిని సేసుకోటానికి నాకేం అభ్యంతరం లేదు మామా. నాకిట్టమే' అయితే డబ్బు నసర ముంది నాకిప్పుడు డబ్బుందేకానీ నా బాద్దెతలు తీరవు బాధ్దెతలు తీర్తేగాని నేను పెళ్ళి సేసుకోను. పిల్లతోబాటుడబ్బిస్తారని సాలామంది వస్తున్నారు నాకు అక్కర్తినన్ని డబ్బు నువ్విస్తే కోటినే సేసుకొంటా" తెగేసి వున్నమాట చెప్పేరు రాముడు.

యాదయ్యదగ్గర డబ్బులేదు. కానీ రాముడిని సేసుకొంటే కోటి సుఖపడ్తుంది కొంచెం గడువిస్తే ఆ మాత్రం డబ్బు తాను కూడబెట్టలేడా?

రాముడు గడువిచ్చాడు పొడిగిస్తూ పోతూనే వున్నాడు. యాదయ్య కష్టపడ్తూనే వున్నాడు. కాని డబ్బు కూడితేనా?

లెక్క పూర్తయింది. నాలుగురోజులు కాదు నాలుగు నెలలైనా రాముడికివ్వాల్సినంత డబ్బు పోగుకాదు అప్పటికీ తను మాములుగా వున్నాడు. కూతుర్ని మేపుతున్నాడు. కాని ఆదాయం పెరగదే? పైసా...పైసా...ఎన్ని పైసాలవులే నో రూపాయి...

ఛీఛీ...వెధవ పైసా బతుకు!

"మామా...కోతుల్ని ఆడించి పొట్టే నింపుకో లేవ్ మామా, కట్నం ఇచ్చి కూతురు పెళ్ళేం సేత్తవ్? నీ కూతుర్ని నేను కొంటాను అమ్మేయ రాదా?"

సింహాచలం గుర్తుకొచ్చాడు యాదయ్యకు.

సింహాచలం కూడా యాదయ్యలాగే కోతుల్ని ఆడించేవాడు మొదట్లో ఆ తర్వాత ఎలుగుబంటి నొకదాన్ని పట్టేడు అదీ అచ్చిరాక చిలక జోస్యాలు చెప్పేడు చివరికి...

పోనీ సింహాచలానికి కోటినిచ్చి చేస్తే?

"అడొట్టి రిగుడీ ఎదవయ్యా. రాముడు సెప్పిండు. బోరు పని సేత్తాడంట' అంచే ఏటనుకున్నావ్? నీ దగ్గర నన్ను కొని మారు బేరానికి మరెవరికో అమ్మేత్తడన్నమాట! మాయదారి ఎదవ కిల్లాడి ఎదవ...థూ"

అటు గొయ్యి-ఇటు నుయ్యి ఏంచెయ్యటం? ఆలోచనలతోనే తెల్లవారింది. కోతుల్ని తీసుకొని ఆటకు బయల్దేరలేకపోయాడు శరీరమంతా నిరసంగా వుంది.

వీపు గోకినట్లయి ఉలిక్కి పడ్డాడు యాదయ్య. శివప్ప యజమానికి డ్యూటీ గుర్తుచేసే మార్గం అది

కానీ యాదయ్యకు అప్పటికీ డ్యూటీపట్ల మనసు పోలేదు ఎన్ని ఆటలు ఆడి ఏం లాభం? కూతురి పెళ్ళికి డబ్బు కూడబెట్టలేడు జయమాల వచ్చి శివప్ప పక్కచేరింది అప్పుడే

'జయమాల లేచిపోయింది' కథలో తను ఎన్ని మలుపుల్ని సృష్టించాడు కర్తకాదన్న జయమాల జీవితానికి ఎంత తేలిగ్గా పరిష్కారాన్ని కనుక్కొన్నాడు తాను? కాని కోటి జీవితంలో అలాంటి మలుపులు వస్తే తను భరించగలడా?

చేసుకొన్న మొగుడుని జయమాల తనూ కాదంటే జనం ఆనందించారు రాకీతో లేచిపోతే వుత్సాహంతో చప్పట్లు కొట్టేరు

కాని కోటి అపని చేస్తే తను సహించగలడా? జనం తన మొహాన వుమ్మేయరూ?

కోటి జీవితం యదార్థం. పచ్చి వాస్తవం

జయమాల జీవితం కల్పితం. కేవలం వూహ.

యిద్దరూ తనకి కావల్సిన వాళ్ళే అయినా తన దృక్పథంలో ఈ వ్యత్యాసమేమిటి?

అలా ఆలోచిస్తున్న యాదయ్య తన ఎదురుగ ముందు కారు ఆగటం గమనించాడు. ఆ కారులో నుంచి ఓ తెల్లబట్టల వ్యక్తి దిగేడు యాదయ్యను గురించి వాకబు చేస్తున్నాడు

యాదయ్య బయటికి తేవాడు ఆ...వున్నా హం...

యజమానిలో మార్పుని గుర్తించిన శివప్ప, జయమాలలు భెంగున యాదయ్య మెడమీదికి ఎగిరి చెరోవైపు కూర్చున్నాయి

"అయ్యబాబూ కోతుల యాదయ్యని నేనే నండీ" అన్నాడు కారు దగ్గరికొచ్చి యాదయ్య.

* * *

ఆ ప్రాంతంలో ఓ గ్రామంలో సినిమా షూటింగ్ జరుగుతోంది ఆ సినిమా ప్రొడ్యూసర్ చాలా విచిత్రమైన వ్యక్తి తెలివిగలవాడే అన్ని శాఖల్లోనూ అనుభవం వుంది తను పూర్తిగా తెల్సినంతవరకు తన ప్రమేయం లేకుండా యితరులని చేయనివ్వడు తను కాంతిగా వుండడు. ఇతరుల కాంతిగా వుండే భరించలేడు వొట్టి మారి.

ఆ సినిమాలో కోతివున్న ఓ దృశ్యం వుంది హీరో హీరోయిన్ను దేవాలయం నుంచి మాట్లాడు



### నూలు పోగు

బట్టల పరిశ్రమ సంఘం సభకు మంత్రి సుబ్బారాయుడు ముఖ్య అతిథిగా వచ్చారు అందరూ మంత్రికి దండలువేసి సన్మానిస్తున్నారు

పిసినారి పాపారావు మాత్రం ఒక సన్నని దారపు పోగుల దండవేశాడు మంత్రికి

"ఏదో చంద్రుడికో నూలు పోగులా..." అన్నాడు

-డి శివరావ్.జీ (తిమ్మాజీపేట)

ఎక్స్‌ట్రా పైజ్





## గొడుగు

ఇంటికి లేడీస్ గొడుగు తెచ్చాడు భాస్కర రావు. భార్య సుశీల గొడవ చేయటం మొద లెట్టింది

"నేనేం చెప్పినా నమ్మను ఈ గొడుగు తప్పకుండా మీ గర్ల్ ఫ్రెండుదే..." అంది

"పొరపాటున లైబ్రరీనుంచి తెచ్చానని చెబుతుంటే వినవేం?" అన్నాడు భాస్కర రావు.

"నాకు తెలియనకున్నారా లైబ్రరీలలో మాట్లాడకూడదు అక్కడికి ఆడవాళ్ళనెలా రానిస్తారు?" ఎదురు ప్రశ్న వేసింది సుశీల

-సి సిల్లా రశీద్ శిక్షక్ (దోమకొండ)

కొంటూ వస్తుంటే హీరోయిన్ చేతిలో కొబ్బరి చిప్ప ప్రసాదాన్ని కోతి లాక్కువెళ్ళి గోపురం ఎక్కి కూర్చుంటుంది. హీరోయిన్ సెంటిమెంట్ దెబ్బతింది కన్నీళ్ళు పెట్టుకొంది అదిచూచి భరించలేని హీరో గోపురం ఎక్కి కోతిచేతిలో కొబ్బరిచిప్పను తీసుకురావటం ఆ దృశ్యం...

ఆ సీనుని అలాగే తియ్యాలంటే శిక్షణ పొందిన కోతిని మద్రాసునుంచి తీసుకురావాలి. ఎందుకొచ్చిన దండుగ. సీను మార్చిరాయిస్తే సరి పోలా? మద్రాసులోనే అలా నిర్ణయం జరిగింది. అందుచేత కోతి విషయం ప్రొడక్షన్ మేనేజర్ పట్టించుకోలేదు ప్రొడ్యూసర్ సీనుమార్చి రాయించటం మర్చిపోయాడు

హీరోహీరోయిన్లు యిద్దరూ కలిసి వుండేసీన్లు రేపు సాయంకాలంతో పూర్తవుతాయి. ఆ తర్వాత ఎవరిదోవన వారు వచ్చిపోతుంటారు నిన్న సాయంకాలం ఆ సీను విషయం అందరికీ గుర్తుకొచ్చింది

ఆ సీనుని మార్చటానికి అందరూ కల్సి తలలు పగలగొట్టుకొన్నారు కాసేపు మార్గం కన్పించలేదు కోతిలేకుండా ఎఫెక్ట్ రావాలి ఎలా? కోతితోనైనా సరే తియ్యాలి హీరో హీరోయిన్లు ఇద్దరూ వుండగానే

కోతి...కోతి...

ప్రొడ్యూసర్ కల్లుతాగి నిప్పుతొక్కిన కోతి అయ్యాడు. ప్రొడక్షన్ మేనేజర్ మీద మండి పడ్డాడు.

"రేపు మధ్యాహ్నం ఆ సీన్ షూటింగ్ చెయ్యాలి ఉదయం ఎనిమిది గంటలకల్లా సీనుకు వుపయోగపడే కోతి నాఎదురుగ్గా వుండాలి. లేకపోతే..."

ఉద్యోగం ఊడుతుంది. యివ్వాల్సిన డబ్బు యివ్వడు అనికి వ్యతిరేకంగా ఫీల్డులో ప్రచారం జరుగుతుంది

ప్రొడక్షన్ మేనేజర్ రాత్రంతా తిరిగి తిరిగి తెల్లారేసరికి యాదయ్యను పట్టుకొన్నాడు.

* * *

కారులో ప్రయాణం-కమ్మటి ఫలహారాలు... కడుపునిండా భోజనం...ఈ సినిమావాళ్ళు ఎంత మంచోళ్లు? ఇప్పుడే ఇలావుంటే తన శివప్ప ఆటల్ని చూశాక యింకా ఎన్ని మర్యాదలు చేస్తారో, ఈ దెబ్బతో తన దరిద్రం తీరుతుంది. రాముడు కోరిన దిబ్బ. కోటి కొరుకున్న మొగుడు...ఎంత అదృష్టం?

"ఒరేయ్ యాదయ్యా. కోతిచేత రిహార్సిల్స్ చేయించుకొమ్మ టే అలా పడుకొన్నా రేంది? అదుగో ఆ గుళ్ళోనే షూటింగ్. కోతి ఏంచెయ్యాలో అదంతా చెప్పింది గుర్తుందిగా కోతి బ్రహ్మాండంగా చేయాలి తెల్సిందా, వెళ్ళు వెళ్ళు..."

కోతి చెయ్యాల్సిన పనేమిటో యాదయ్య ఎప్పుడో గ్రహించేసేడు. డేన్సులు ఫైటింగ్‌లు చెయ్యగలిగిన శివయ్యకు కొబ్బరిచిప్ప తీసుకొని గుడిగోపురం ఎక్కడం పోలేకా? పక్కా?

అతను కోతుల్తో గుడికి చేరిన కాస్సేపటికి సినిమా యూనిట్ మొత్తం ఆ గుడికి చేరింది

కారు దిగిన దగ్గరనుంచి ప్రొడ్యూసర్ హడావుడి చేయసాగేడు

ఆ జనాన్ని, వారి వేషాల్ని అట్టహాసాల్ని. డాబుదర్జాల్ని చూచి యాదయ్య బెదిరిపోయాడు అసహజమైన వింత ప్రపంచంలో వున్నట్లనిపించింది. కోతులు భయపడ్డాయి బెరుకుగా జనాన్ని చూస్తూ యాదయ్య వెనక నక్కాయి

"కోతి...కోతి... సెట్ రెడీ..." ప్రొడ్యూసర్ అరిచాడు

శివప్పను తీసుకొని యాదయ్య భయపడ్తూ అతని దగ్గరికి వెళ్ళేడు

కోతి ఏం చెయ్యాల్సిందీ చెప్పేరు డైరెక్టర్.

"చెయ్యగలదా నీ కోతి?" ప్రొడ్యూసర్ అడిగేడు.

"అయ ఫైటింగ్‌లు డేన్సులు కూడా సేత్తందండి..."

ప్రొడ్యూసర్ 'ఊ' అంటూ కసిరేడు యాదయ్యతోపాటు శివప్పకూడా వణికిపోయాడు

షాట్‌కు అంతా రెడీ అయిపోయింది. "యాక్షన్" అన్నాడు డైరెక్టర్.

కెమెరా స్టార్టయింది ప్రొడక్షన్ మేనేజర్ యాదయ్యను చేత్తో పొడిచేడు. యాదయ్య శివప్పను వదిలేడు అందరికళ్ళూ శివప్పపైనే.

శివప్ప హీరోయిన్ చేతిలో కొబ్బరి చిప్పను చూశాడు దాన్ని లాక్కోవాలి-అని తెల్సు. కానీ యిచ్చింది తీసుకోటం తప్ప లాక్కోటం తెలీదే! ఆ సహజ గుణాన్ని మర్చిపోయిందే తను! పైగా భయం వాళ్ళు గొప్పవాళ్ళు. లాక్కుంటే ఏమనుకుంటారో...

'శివప్పా ఆయమ్మ సేతిలో కొబ్బరి సిప్పను లాక్కోరా లాక్కోరా .సూత్తా నిలబడ్డా వేంది? లాక్కోరా...' గుండెలు పగిలేలా అరుస్తున్నాడు యాదయ్య.


కాని అతనికి తెలీదు తాను తన భుక్తికోసం కోతి సహజ స్వభావాన్ని చంపేసేనని తాను నేర్పిన ఫీట్స్‌ని చేయగల యంత్రంగా ఆ కోతి మారిందని–

"కట్..." అన్నాడు ప్రొడ్యూసర్ కోపంగా

"ఏరా? యిదేం కోతిరా వెధవా. మనుష్యుల్తో పాటు కోతులు కూడా యిలా ఫిలిమ్ వినటం మొదలుపెడ్తే నా నెత్తిన చెంగే యిక"

యాదయ్య ప్రొడ్యూసర్‌ని బతిమలాడి మరో అవకాశం సంపాదించాడు శివప్పను అతనికి

## ముదనష్టం కొంప



తీసుకెళ్ళి లాలించాడు. బ్రతిమలాదేడు, బెదిరించాడు

"శివప్పా నీపున్నెముంటుంది కొబ్బరిసిప్ప కాత్తా ఎతుకెళ్ళి, ఆ గోపురంమీద కూర్చోనా నాయనా. కోటికి పెల్లవుతుంది సిక్కల్లు పోయిస్తా యీసారి సేత్తివు కదూ? సేయక పోతే సూస్కో...యిక నీ ముగం సూడను ఆ—

ఈసారి హీరోయిన్ చేతిలో కూచి భయపడూ భయపడ్తూ కొబ్బరిచిప్ప లాక్కొన్నాడు లాక్కోగానే చంగున ఎగురుకొంటూ వెళ్ళి గోపురం ఎక్కి కూర్చోలేదు అయినా కెమెరా ఆగలేదు.

"హమ్మయ్య" యాదయ్య నిట్టూర్చాడు

హీరో కిష్టపడి గోపురం ఎక్కుతున్నాడు. అతడు తనని సమీపిస్తుంటే కోతి కోపంగా అరవాలి అతడిని భయపెట్టాలి కాని హీరో సమీపిస్తుంటే శివప్ప భయపడ్డాడు. ఆ భయంలో కొబ్బరిచిప్ప అతని చెయ్యి జారి క్రింద పడింది.

"కట్..." డైరెక్టర్ అరిచాడు

"క్లోజ్ దిసీన్. ఫిలిమ్ వేస్ట్ టైమ్ వేస్ట్, నాన్సెన్స్" ప్రొడ్యూసర్ చిరాకుపడ్డాడు

కొబ్బరి చిప్పను మళ్ళీ తీసుకు రావటానికి క్రిందికి దిగుతున్న కోతి కాలు ఎందులోనో యిరుక్కొంది బాధగా అరిచింది

క్షణంలో సినిమా జనం కారలో అదృశ్యమయ్యారు యాదయ్య కళ్ళల్లో నీళ్ళు తిరిగేయి కోపం...బాధ ఆవేశం...కుంటుకుంటూ కుంటు కుంటూ దీనంగా దగ్గరికొచ్చేడు శివప్ప జోలెలో కిర్ర తీసేడు యాదయ్య వొళ్ళు మారిచేడు మరు క్షణంలో శివప్ప ఆక్రందనలతో దేవాలయం మోగిపోయింది!

* * *

యాదయ్య కాళ్ళీడ్చుకొంటూ నడుస్తుంటే ఆ కోతి నీరసం వదిలిపోతున్నట్లుంది. నడవలేక నడవలేక కుంటుతూ అతికష్టం మీద నడుస్తున్నాడు శివప్ప వారి వెనుక రెండు కోతులూ దిగాలుపడి వెలచూపులు చూస్తూ నడుస్తున్నాయి.

శ్మశానంలో అప్పుడే శవద హనం చేసి వస్తున్న వారిలా వున్నారంతా—

వెళ్ళేటప్పుడు—కారు అశ. ఆనందం—

తిరిగి వచ్చేటప్పుడు—నడక. నిరాశ, నిస్పృహ దుఃఖం...ఎంత మోసం? తన పని పోయింది. సంపాదన పోయింది అవసరం కొద్దీ తీసుకెళ్ళి అవితీరంగానే విసిరికొట్టేరు వాళ్ళు తిండి పెట్టకపోతే పోయిరి తిట్టినా బాగుండేదిగా? అసలు పలకరించే నాధుడేడి అక్కడ? వొక్క పైసా యివ్వలేదు పని చేయించుకొన్నందుకు కాకపోతే మానె! తన స్థితికి జాలి తల్లి అన్నా యివ్వ వొచ్చే? ఊహు...

పైకి పటారం లోన లొటారం మనుష్యులు! ఆ గొప్పోళ్ళనన్నా ఆటచూచి పైసా ధర్మం చేసే జనం ఎంత గొప్పోళ్ళు? ఛీ ఛీ...అదంతా వో పాపిష్టి కల. మర్చిపోదామంటే ... మనసు వూరుకోదే?

యిల్లు దగ్గర పడ్తోంది భయం. సర్వాన్ని కోల్పోయిన దిగులు...

కోటి ఏ చేస్తున్నదో! తనకోసం ఎదురు చూచి చూచి...

సింహాచలం గుర్తుకొచ్చాడు జయమాల వధ గుర్తుకొచ్చింది

అమ్మో! తన కోటి బ్రతుకు అలా కాకూడదు

శివప్ప నడవలేక వేల గూలేడు. చెట్లమీద సంచారం చేయాల్సిన వానరానికి ఏంగతిపట్టింది?

శివప్ప నిస్సహాయంగా యజమాని వైపు చూశాడు యాదయ్య గుండెలోనుంచి దుఃఖం ఎగదన్నుకొచ్చింది.

"సచ్చిపోలేవా శివప్పా రెండు చేతుల్తో కోతిని దగ్గరికి తీసుకొన్నాడు యాదయ్య అల్లేదో పగం బొడు త్తరినుకొని సిన్ను కట్టబెట్టేరా? ఆసెకు బోయాను ఆర్లుసుకొట్టలేక నీ కాళ్లు యిరగ్గొట్టేను నా నడుం యిరగ్గొట్టుకొన్నాను అస్సలు నిదేం తప్పు లేదురా శివప్పా నా కూటికోసం సిన్నట్టా తమారు సేయటం నాది తప్పు నన్ను సెమించరా ఎల్దాంపద"

శివప్పను మెడ మీద కెక్కించుకొని మెల్లగా యిలు చేరేడు యాదయ్య. యింట్లో కోటేశ్వరి లేదు వో మూల డోలక్, తప్పెట...కోతుల్ని ఆడించే పరికరాలు...

"నీ కూతురు నీ కోసం ఎదురు సూస్తూ సూస్తూ సిన్నదే ఎల్లిందయ్యా రావుడు ఎవర్నో సేసుకొంటానని కబురు సేసిందంట సింహాసెలం గాడితో ఎల్తున్నానని సెప్పమంది నీ కూతురు" పక్కయింటి అవ్వ చెప్పింది.

శివప్పను కిందికి దించి నీరసంగా నేలమీద కూలబడ్డాడు యాదయ్య. అతనికి ఏడవ్వాలని పించింది. ఏడుపు రాలేదు పెద్దగా నవ్వాలని పించింది నవ్వు రాలేదు

"ఒరేయ్ శివప్పా! జయమాల లేసిపోయింది. కూటికోసం నేనల్లిన కత అది కూటికోసం నేనల్లిన కత అది. ఇప్పుడు కోటి లేసిపోయింది. నేనలిన కతను యినీయినీ...నా సేతికానితనాన్ని సూసీసూసి...కోటి జయమాల కతను నిజం సేసింది హహహ..." నవ్వుతూ అరిచేడు. అరుస్తూ నవ్వేడు నవ్వినవ్వి ఏడ్చాడు ఏడ్చి ఏడ్చి నీరసంతో శివప్పను కౌగిలించుకొన్నాడు.

శివప్ప ఉలుకు లేదు. పలుకు లేదు

మనిషి కోతిలో ఐక్యం అయ్యాడు.

దిగాలుపడి చూస్తున్న మిగతా రెండు కోతుల మెళ్ళలోని తాళ్ళు అవతలి కొసలు యాదయ్య గుప్పిటలోనుంచి విడివడ్డాయి సేచ్ఛ...విముక్తి.

కానీ...

ఆ రెండు కోతులూ ఎటు పోవాలో, ఏం చేయాలో తోచనట్లు అలా నిలబడిపోయాయి

ఉన్నట్లుండి డోలక్ శబ్దం వినిపించింది.

తాషా-తప్పెట-మోగింది.

తోషి బజావా...బాజా బజావా...మియ... తోషీ బజావా...

పాడటానికి మనిషేడీ?

చుట్టంగాడు

Mallik

